# ప్రజా మైత్రి
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ప్రచురణ : జగిత్యాల  సంపుటి : 05  సంచిక : 168  పేజీలు : 04  వెల రూ. 2  గురువారం  18 - 12 - 2025



ఎమ్మెల్యేల అనర్హత అంశం... స్పీకర్ తీర్పుపై కోర్టుకు వెళ్ళనున్న బిఆర్ఎస్

### ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత
# పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ తీర్పు
- ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన గడ్డం ప్రసాద్ కుమార్
- ఎమ్మెల్యేలు సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టీకరణ
- ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు చూపలేకపోయారని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు
- మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు
- ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన గడ్డం ప్రసాద్ కుమార్
- ఈ నెల 19న మరోమారు విచారణ




ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక తీర్పు వెలువరించారు. ఆయన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టేశారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ తెలిపారు.ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు చూపలేకపోయారని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. వారంతా సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టం చేస్తూ అరికెపూడి గాంధీ, మహిపాల్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్ అనర్హత పిటిషన్లను కొట్టేశారు.మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. ఇందులో ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. కడియం

- మిగతా 2 లో

## బీజేపీ కుట్రలకు నిరసనగా లక్ష మందితో సభ

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కేంద్రంపై జగ్గారెడ్డి ఆగ్రహం
- గాంధీ, నెహ్రూల పేర్లు లేకుండా బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ
- రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా
- అప్పుడు బీజేపీ నేతల పరిస్థితి ఏంటని ప్రశ్న




కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని చూస్తోందంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా కేవలం గాంధీ, నెహ్రూలను లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, వారి పేర్లను చరిత్ర నుంచి చెరిపేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈరోజు గాంధీ భవన్‌లో

- మిగతా 2 లో

### హైదరాబాద్‌కు చేరుకున్న
## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


2 లో

- ప్రత్యేక విమానంలో హకీంపేటకు చేరుకున్న రాష్ట్రపతి
- స్వాగతం పలికిన గవర్నర్, మంత్రులు
- ఈ నెల 22 వరకు హైదరాబాద్‌లో ఉండనున్న రాష్ట్రపతి

### మోదీకి కారు డ్రైవర్‌గా మారిన
# ఇథియోపియా ప్రధాని

- స్వయంగా కారు నడిపి మోదీని ఎయిర్ పోర్టు నుంచి హోటల్ కు తీసుకొచ్చిన ఇథియోపియా ప్రధాని
- ఇరు దేశాల చారిత్రక బంధాన్ని గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని
- మోదీకి ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారం



ప్రధాని నరేంద్ర మోదీ తన ఇథియోపియా పర్యటనలో భాగంగా ఈరోజు ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. భారత్, ఇథియోపియా మధ్య వాతావరణంలోనే కాకుండా స్ఫూర్తిలోనూ సారూప్యత ఉందని అన్నారు. ఈ పర్యటన సందర్భంగా మోదీకి అరుదైన గౌరవం లభించింది. ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ అలీ స్వయంగా కారు నడుపుతూ విమానాశ్రయం నుంచి హోటల్ వరకు మోదీని

- మిగతా 2 లో

# 16 మంది మావోల అరెస్ట్

- మావోయిస్టు పార్టీ కీలక లేఖ
- ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్
- అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ
- అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ


2 లో

# మెస్సీకి ఖరీదైన వాచ్ గిఫ్ట్ ఇచ్చిన అనంత్ అంబానీ


2 లో

- ధర తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే!
- మెస్సీకి రూ.10.9 కోట్ల విలువైన రిచర్డ్ మిల్లే వాచ్ బహుమతి ఇచ్చిన అనంత్ అంబానీ
- ప్రపంచవ్యాప్తంగా 12 మాత్రమే ఉన్న ప్రత్యేక ఎడిషన్
- భారత్ పర్యటనలో భాగంగా వంతారా సందర్శన
- ఈ అరుదైన వాచ్ పలువురు ప్రముఖుల వద్ద మాత్రమే ఉన్న వైనం

## వచ్చే జనవరి నుంచి జిల్లాల్లో సీఎం చంద్రబాబు ఆకస్మిక తనిఖీలు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఇకపై జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని వెల్లడి
- మూడు నెలల్లో పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఆదేశం
- తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం
- వచ్చే త్రైమాసికానికి జీరో గ్రీవెన్సులు లక్ష్యంగా పనిచేయాలని సూచన




ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఏమాత్రం జాప్యం సహించేది లేదని, 'జీరో టాలరెన్స్' విధానంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల పనితీరును పరిశీలించేందుకు జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని ఆయన హెచ్చరించారు.కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో

- మిగతా 2 లో

### బీజింగ్‌లో కాలుష్యం
# కట్టడికి మేం ఇలా చేశాం

- దిల్లీ పొల్యూషన్‌పై భారత్‌కు చైనా కీలక సూచనలు
- కాలుష్యం వెతలు భారత్, చైనాలకు బాగా తెలుసు
- 3 వేలకుపైగా భారీ పరిశ్రమలను నగరం బయటికి పంపాం
- మెట్రో రైల్, బస్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేశాం
- భారత్‌కు కీలక సూచనలిస్తూ చైనా ఎంబసీ ట్వీట్


2 లో

### స్వచ్ఛ రథం
# సత్ఫలితాలనిస్తోంది

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్
- గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం
- 'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం
- ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత



కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా 2 లో

### ఆంధ్రప్రదేశ్‌ను
# అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- అదే మన టార్గెట్... కలెక్టర్లకు రోడ్ మ్యాప్ ఇచ్చిన చంద్రబాబు
- రాష్ట్రానికి 17.11 శాతం వృద్ధి లక్ష్యంగా నిర్దేశించిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ విధానాలతో ఏపీ దక్షిణాదిలో చివరి స్థానానికి చేరిందని ఆవేదన
- వ్యవసాయం, ఉద్యాన రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచన
- 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- పెట్టుబడుల ఒప్పందాలను కార్యరూపంలోకి తెచ్చేలా పనిచేయాలన్న మంత్రి లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి ప్రగతి పథంలో నడిపి, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం నాడు సచివాలయంలో ఆయన అధ్యక్షతన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై లోతైన సమీక్ష నిర్వహించిన సీఎం, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి సంబంధించిన స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను అధికారుల

- మిగతా 2 లో

# సంపాదకీయం

## చివరికి ఇలాగే నీలాగే

సో ఫాలో పడుకుని ఉన్నావు నువ్వు. మునుపు ఎన్నడో, ఎన్నేళ్ల క్రితమో పగిలిన పాత కిటికీ అద్దంలోంచి వెలుతురు, దుమ్ము పట్టి పాలిపోయిన కాగితంలాగా! సోఫాలో, ఎవరో ఉండగా చేసి విసిరి కొట్టిన ఆదే కాగితంలాగా, ముడతలు పడి ఉన్నావు నువ్వు! లొట్టపోయి స్ప్రింగులు బయట పడుతున్న, దుప్పటి లేని ఆ మురికి సోఫాలో దగ్గరగా ముడుచుకుని, గుప్పెడంత ఎముకల పోగులాగా, తడిచిన గోడల అరలలో మగ్గిపోయిన పుస్తకాల వాసనలాగా, ఎన్నో ఏళ్లుగా మార్చని కర్టెన్స్ లాగా, పాలిపోయిన వాటి రంగుల్లాగా, ఆ గదుల్లో తిరుగాడే నల్లని నిశ్శబ్దం లాగా. తుడవని పాత ఫొటోలాగా. మసి పట్టిన స్టవ్ లాగా, వంట గదిలోనే ఒక అరలో నూనె మరకలతో నువ్వు ఇక పూజించని వెలసిపోయిన దేవుని పటంలాగామరి ఎప్పుడైనా నేను ఆ కాగితపు ఉండను విప్పితే, లోపల వంకర టింకరగా పిల్లలు దిద్దుకున్న చిన్న అక్షరాలు ఏవో. వాళ్ళు వేసుకున్న పెన్సిల్ బొమ్మలు ఏవో: తెల్లగా, నల్లగా! ఇల్లు, చెట్టు, గూడూ, పిట్టలూ. వాటి అన్నిటి మధ్యగా ఒక ముద్దలాగా, ఎండిన ఇంకు. దాని మరక! నీ చేయే తొణికి ఇంకు బుడ్డీ జారిందో, లేక నీ హృదయమే నేల రాలి, చిట్లి, ముక్కలయి నెత్తురు ముద్దగా చిందిందో కానీ, నీలో నల్లగా కమిలిన ఆ ఇంకు మరక! పోదు అది! నువ్వు కాలి, పట పటా నీ బొమికలు విరిగి, చివరికి నిన్ను బూడిదగా మిగిల్చిన ఆ ప్రేమ మరక. పోదు అది, బాల్యంలో అమ్మవారు వస్తే పోడానికి, నీ నుదిటిన వాళ్ళు కాల్చిన మచ్చలాగా: అది! పోదు అది, నిన్ను స్థబ్దుగా మార్చిన

**ఆ పచ్చి గాయం మరక! ప్రేమ మరక**

**సోఫాలోనే పడుకుని ఉన్నావు నువ్వు. పగిలిన**

నీ శరీరంలోంచి చిన్నగా మసక వెలుతురు. ఈదురు గాలి: ఈలలాగా. మరి ఎక్కడో రెక్కలు కొట్టుకునే సవ్వడి. కొట్టుకునే రెక్కలు విరిగి, విలవిలలాడి, ఇక అవి నెమ్మదిగా ఆగిపోయే చప్పుడు. ఆనక నిశ్శబ్దం. చీకటే గదులుగా మారి ఉన్న ఆ ఇంట్లో, అనంతమైన నీ ఒంటరితనంలో, ఇటువంటి వృద్ధాప్యంలో నీలో ఒక మూలుగు, అప్పుడు! "అమ్మా" అని అన్నావా? ఏదో గొణుగుతావు: "నానీ" అని పిలిచావా? "నీళ్లు" అని అడిగావా? నీ చేతిని చాచావా? సోఫా పక్కగా, పల్చటి శాలువాలోంచి నిస్సత్తువతో ఎముకలు బయటపడిన నీ చేయి! ఎవరినో పిలుస్తున్నట్లు, ఎవరినో ఉండమన్నట్లుగా... ఆ చేయి... "ముట్టుకో" అని చిన్నగా గుసగుసగా అన్నట్లుగా! అన్నావా లేక నేనే భ్రమ పడ్డానా? నువ్వు నాకు తెలుసు అనీ, నిన్ను అర్థం చేసుకున్నాననీ...సోఫాలోనే ఇంకా పడుకుని నువ్వు: అట్లా. ఇన్నాళ్లూ తిన్నావో లేదో, పడుకున్నావో లేదో ఎవరికీ తెలియదు. అన్నీ మరొకరికే అయ్యి, అన్నీ మరొకరికే చేసి - నిన్ను నువ్వు మరచి - చివరికి ఎవరూ లేక ఒక్కదానివే అయ్యి, ఏ చేతిలోంచో - విసిరి వేయబడో, లేక క్రమేణా చేజారిపోయో, నీలోంచి నువ్వే తప్పిపోయి, ప్రేమ ఉందని కడ దాకా నమ్మీ నమ్మీ, ఏమీ లేకుండా, ఎవరికీ ఏమీ కాకుండా చివరికి ఇలా చివికిపోయి మిగిలి, నిద్ర మాత్రలతో, మందులతో, నిరంతరం నీతో ఉంచుకునే జండూ బామ్‌తో, పోగా మిగిలిన ఒక కన్నుతో, ఏదీ సరిగ్గా చూడలేక, ఏదీ పూర్తిగా వినలేక, రాత్రిలో రాత్రై, చీకట్లోని ఏడుపై, లీలగా వినిపించే వెక్కిళ్ళై, ఈ డెబ్బై అయిదేళ్ల వయస్సులో - గాలికి ఎటో కొట్టుకుపోయే, ఎంతో ఇష్టంతో నువ్వే రాసుకుని, బొమ్మలు వేసుకుని, ఎందుకో ఏడుపు దిగమింగుకుని చించి ఉండ కట్టి చీకట్లోకీ గాలిలోకీ విసిరేసుకున్న కాగితానివై, చివరికి ఇలా... చివరికి ఇలాగే, చివరికి ఇలాగే నీలాగే

## వచ్చే జనవరి నుంచి జిల్లాల్లో సీఎం చంద్రబాబు ఆకస్మిక తనిఖీలు

**మొదటిపేజీ తరువాయి** – చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో విశ్లేషణ చేసి, పాలనను మెరుగుపరచాలన్నారు. గ్రీవెన్సులు తక్కువగా వస్తేనే పాలన బాగున్నట్లు లెక్క అని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే త్రైమాసికానికి 'జీరో గ్రీవెన్సుల'ను లక్ష్యంగా నిర్దేశించారు.రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలను రాబోయే మూడు నెలల్లోగా పూర్తిగా శుభ్రపరిచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే జలవనరుల శాఖ వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. నీటి భద్రత గురించి మాట్లాడుతున్న తరుణంలో ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండకూడదని చంద్రబాబు తేల్చిచెప్పారు.

## మోదీకి కారు డ్రైవర్‌గా మారిన ఇథియోపియా ప్రధాని

**మొదటిపేజీ తరువాయి** – తీసుకువచ్చారు.పార్లమెంటులో మోదీ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య రెండు వేల ఏళ్ల నాటి చారిత్రక, వాణిజ్య సంబంధాలను గుర్తుచేశారు. ఆధునిక కాలంలో ఇథియోపియా విముక్తి కోసం భారత సైనికులు కూడా పోరాడారని తెలిపారు. ముఖ్యంగా వేలాది మంది భారతీయ ఉపాధ్యాయులు ఇక్కడికి వచ్చి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దారని, వారు ఇథియోపియా ప్రజల హృదయాలను గెలుచుకున్నారని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో భారత్ 150కి పైగా దేశాలకు మందులు, వ్యాక్సిన్లు పంపిందని, అందులో భాగంగా ఇథియోపియాకు 4 మిలియన్లకు పైగా డోసులు అందించడం గర్వకారణమని అన్నారు.అంతకుముందు 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా ఇథియోపియా ప్రధానితో కలిసి మోదీ అడిస్ అబాబాలో ఒక మొక్కను నాటారు. అనంతరం చారిత్రక అద్వా యుద్ధ విజయ స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. ఈ స్మారకం 1896లో ఇటలీ ఆక్రమణదారులపై ఇథియోపియా సైన్యాలు సాధించిన చారిత్రక విజయానికి ప్రతీక. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'ను ప్రదానం చేశారు. ఈ గౌరవానికి ఆయన ఇథియోపియా ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నిన్న అడిస్ అబాబా చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.

## మెస్సీకి ఖరీదైన వాచ్ గిఫ్ట్ ఇచ్చిన అనంత్ అంబానీ

**మొదటిపేజీ తరువాయి** – ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తన భారత పర్యటనను విజయవంతంగా ముగించాడు. కోల్‌కతా, హైదరాబాద్, ముంబై, న్యూఢిల్లీ నగరాల్లో పర్యటించిన ఈ అర్జెంటీనా స్టార్, తన టూర్‌లో భాగంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ అనంత్ అంబానీ స్థాపించిన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం 'వంతారా'ను కూడా సందర్శించాడు. ఈ సందర్భంగా అనంత్ అంబానీ, మెస్సీకి అత్యంత అరుదైన, ఖరీదైన వాచ్‌ను బహుమతిగా అందించారు.అనంత్ అంబానీ బహూకరించిన ఈ వాచ్ 'రిచర్డ్ మిల్లే %=వీ 003-ఎ2 +మీ% టూర్‌బిలాన్ ఆసియా ఎడిషన్'. దీని విలువ సుమారు రూ.10.9 కోట్లు. ప్రపంచవ్యాప్తంగా కేవలం 12 యూనిట్లు మాత్రమే తయారు చేయబడిన అత్యంత అరుదైన వాచ్‌లలో ఇది ఒకటి. వంతారాకు వచ్చినప్పుడు మెస్సీ చేతికి ఎలాంటి వాచ్ లేదని, తిరిగి వెళ్లేటప్పుడు ఆయన ఈ కొత్త వాచ్ ధరించి కనిపించడం పలువురు గమనించారు.బిజినెస్ టుడే కథనం ప్రకారం ఈ వాచ్‌లో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. మాన్యువల్-వైండింగ్ టూర్‌బిలాన్ మూవ్‌మెంట్, డ్యూయల్ టైమ్-జోన్ ఇండికేటర్, పవర్-రిజర్వ్, టార్క్ ఇండికేటర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. దీని కేసును ఏరోస్పేస్, ఫార్ములా 1 రేసింగ్‌లో ఉపయోగించే కార్బన్ టీపీటీ మెటీరియల్‌తో తయారు చేశారు. గురుత్వాకర్షణ ప్రభావాన్ని తట్టుకుని కచ్చితమైన సమయాన్ని చూపేలా టూర్‌బిలాన్ టెక్నాలజీని ఇందులో పొందుపరిచారు.ప్రపంచవ్యాప్తంగా బ్రూనై సుల్తాన్ హసనల్ బోల్కియా, ఫార్ములా 1 డ్రైవర్ మిక్ షూమేకర్, ఫెరారీ మాజీ టీమ్ ప్రిన్సిపల్ జీన్ టాడ్ వంటి అతి కొద్దిమంది ప్రముఖుల వద్ద మాత్రమే ఈ ప్రత్యేకమైన వాచ్ ఉంది. ఇప్పుడు ఈ జాబితాలో లియోనెల్ మెస్సీ కూడా చేరాడు.

## 16 మంది మావోల అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి** – ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. 'ఏక్ భారత్, శ్రేష' భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది. బీజేపీ విధానాలు కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తున్నాయని విమర్శించింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూసేందుకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** – ముందుంచారు. గడచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలు సాధించామని, ఈసారి 17.11 శాతం వృద్ధి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో సాధించిన త్రైమాసిక ఫలితాల కోసం పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురుచూస్తాను. అధికారులు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి" అని అన్నారు. మొత్తం 17 కీలక రంగాల్లో (వర్టికల్స్) సమాన ప్రగతి సాధిస్తేనే రాష్ట్ర జీఎస్‌డీపీ పెరుగుతుందని, పశుసంపద, తయారీ రంగం, మత్స్య పరిశ్రమ వంటి అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన తప్పుడు విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో మనం తెలంగాణతో పోటాపోటీగా ఉండేవాళ్లం. కానీ, గత ప్రభుత్వ చర్యల వల్ల దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏపీ చివరి స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితిని మార్చి, తిరిగి గేరప్ చేసి అగ్రస్థానానికి చేరాలి," అని ఆయన అధికారులను ఉత్తేజపరిచారు. 2024 తర్వాత జీఎస్‌డీపీలో కొంత మెరుగుదల కనిపిస్తోందని, దీనిని మరింత వేగవంతం చేయాలని



ఆదేశించారు.రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. వ్యవసాయం ఎప్పుడూ డిమాండ్ ఆధారితంగా ఉండాలన్నారు. "వ్యవసాయ రంగంలో ఎంత చేసినా ఇంకా చేయాల్సింది మిగిలే ఉంటుంది. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేయాలి. మన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పంపగలిగితేనే ఈ రంగం స్థిరత్వం సాధిస్తుంది" అని వివరించారు.ఉద్యాన రంగంలో ఏపీ ఇప్పటికే ప్రథమ స్థానంలో ఉందని, ఈ రంగంలోకి సుమారు రూ. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంటల ప్రణాళికలో భాగంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, డిమాండ్ ఆధారిత పంటలు, నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ వంటి పది సూత్రాలను అనుసంధానించాలని సూచించారు.అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను 'పూర్వోదయ' కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రయాణంలో ఏ ఒక్కరు వెనుకబడ్డా లక్ష్యాలను చేరుకోవడం కష్టమవుతుందని హెచ్చరించారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలను కార్యరూపంలోకి తెచ్చేందుకు భూ కేటాయింపులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులమంతా దీనిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

**మొదటిపేజీ తరువాయి** – అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు.ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు.మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు. పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్'లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు



అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## బీజింగ్‌లో కాలుష్యం కట్టడికి మేం ఇలా చేశాం

**మొదటిపేజీ తరువాయి** – ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా చలికాలం వేళ దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రరూపం దాల్చింది. ఈ తరుణంలో కాలుష్య భూతం కట్టడికి చైనా రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. వేగవంతమైన నగరీకరణ జరిగే క్రమంలో వాయు కాలుష్యం వల్ల కలిగే ఇబ్బందుల గురించి భారత్, చైనాలకు బాగా తెలుసని చైనా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి యూ జింగ్ పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రపంచ పొగమంచు రాజధానిగా పిలిచిన చైనా రాజధాని బీజింగ్‌లో గత పదేళ్ల వ్యవధిలోనే గాలి నాణ్యతను గణనీయంగా పెంచగలిగామని ఆమె తెలిపారు. కాలుష్యాన్ని బీజింగ్ నగరం ఎలా ఎదుర్కొందనే సంపూర్ణ సమాచారంతో స్టెప్ బై స్టెప్ సూచనలను 'ఎక్స్' వేదికగా యూ జింగ్ ట్వీట్ చేశారు. వాయు కాలుష్యం తగ్గకముందు, తగ్గిన తర్వాత బీజింగ్ నగరం ఎలా ఉందనేది సూచించే ఫొటోలను ఈ ట్వీట్‌లో జతపరిచారు. ఈ నెల(డిసెంబరు) 15వ తేదీ నాటి బీజింగ్, ఢిల్లీ నగరాల గాలి నాణ్యతా సూచికల స్క్రీన్ షాట్‌లను కూడా ఆమె జోడించారు. వీటి ప్రకారం ఢిల్లీలో గాలి నాణ్యతా సూచీ 447 పాయింట్లు, బీజింగ్‌లో గాలి నాణ్యతా సూచీ 67 పాయింట్లు ఉంది.

**కాలుష్య ఉద్గారాల నియంత్రణ కీలకం**

"స్వచ్ఛమైన గాలిని సాధించడం అనేది రాత్రికి రాత్రి జరిగే పనికాదు. అయితే నిర్దిష్ట దీర్ఘకాలిక చర్యల ద్వారా దాన్ని సాధించొచ్చు. ఈ క్రమంలో వాహన ఉద్గారాలను నియంత్రించాల్సి ఉంటుంది. పారిశ్రామిక పునర్ వ్యవస్థీకరణ చేసే దిశగా అడుగులు వేయాలి. చైనా ఇలాంటి కఠిన చర్యలనే బీజింగ్ నగరంలోనూ అమలు చేసింది. యూరో-6 ప్రమాణాలకు సరిసమానమైన కాలుష్య ఉద్గార నియంత్రణ ప్రమాణాలను తు.చ తప్పకుండా బీజింగ్‌లో అమలు చేశాం. పాత వాహనాలను, బాగా పొగను వదిలే వాహనాలను వినియోగించకుండా ఆపాం" అని చైనా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి యూ జింగ్ తెలిపారు.



## బీజేపీ కుట్రలకు నిరసనగా లక్ష మందితో సభ

**మొదటిపేజీ తరువాయి** – మీడియాతో మాట్లాడిన ఆయన, బీజేపీ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మోదీ, అమిత్ షాలు పుట్టకముందే, 1930లోనే గాంధీజీ 'రఘుపతి రాఘవ రాజారాం' అంటూ సత్యాగ్రహం చేశారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడితే, బీజేపీ మాత్రం అదే పేరుతో ప్రజలను విభజిస్తోందని విమర్శించారు. "గాంధీ, నెహ్రూ మీలా క్రిమినల్స్ కాదు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ 12 ఏళ్లు జైలు జీవితం గడిపారు. అలాంటి వారిపై ఇప్పుడు బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.కేంద్ర ప్రభుత్వ కుట్రలకు నిరసనగా త్వరలో సంగారెడ్డిలో లక్ష మందితో భారీ నిరసన సభ నిర్వహిస్తామని జగ్గారెడ్డి ప్రకటించారు. మోదీ పాలనలో పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదని, రైతులు, యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ప్రజలు ఏదో ఒకరోజు రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తారని, అప్పుడు బీజేపీ నేతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అయ్యాక ఈడీ, సీబీఐ వంటి సంస్థలు మీ మాట వింటాయా? అని నిలదీశారు. అధికారం శాశ్వతం కాదని, బీజేపీ నేతలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్ చేరుకున్నారు. ఆమె ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క స్వాగతం పలికారు. ఆమె డిసెంబర్ 22 వరకు హైదరాబాద్‌లో ఉంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పలుచోట్ల ట్రాఫిక్ నిబంధనలు వర్తిస్తాయి. రాష్ట్రపతి నిలయంలోనే ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ




నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్

**మొదటిపేజీ తరువాయి** – శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈ నెల 19న మరోమారు విచారణ జరగనుంది. 8 మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన గడ్డం ప్రసాద్ కుమార్ ఇవాళ ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. కాలే యాదయ్య, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు ఇవ్వనున్నారు.పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, గద్వాల నుంచి బండ్ల క ృష మోహన్ రెడ్డి, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు.ఈ పది మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు




తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలని హైకోర్టు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులతో సంత ృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ ఏడాది జులై 31వ తదీన ఆ పది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను మూడు నెలల్లో తేల్చాలని స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమర్ బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ వేగవంతం చేశారు. నిర్దేశించిన మూడు నెలల గడువులోపు విచారణ పూర్తి చేయకపోవడంపై నవంబర్‌లో సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్న సుప్రీంకోర్టు, త్వరగా నిరయం తీసుకోవాలని స్పష్టం చేసింది. లేదంటే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా స్పీకర్‌ను హెచ్చరించింది. నోటీసులు అందుకుని స్పందించిన 8 మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసేందుకు మరో రెండు నెలలు సమయం కావాలని స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ సందరరేలోనే సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు చెంది ఇప్పటికే క్రాస్-ఎగ్జామి నేషన్ పూర్తయింది. ఆ ఎమ్మెల్యేలపై నిరయం రిజర్వ్ చేసిన స్పీకర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల విషయంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా వివరణ ఇవ్వకుండా మరింత సమయం కావాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని తమ వాదనల్లో స్పష్టం చేశారు. ఇప్పటికీ తాము సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని వెల్లడించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో అధికారికంగా చేరలేదని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రితో సమావేశమైనట్లు తెలిపారు.

ప్రజా మంటలు

గురువారం 18 - 12 - 2025

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపు దారుణం

## పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డా. కోట నీలిమ

## రాంగోపాల్ పేట గాంధీ విగ్రహం వద్ద ఆందోళన

**సికింద్రాబాద్, డిసెంబర్ 17 ( ప్రజామంటలు) :** ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ 'వికసిత్ భారత్%-%గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గా పేరు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును పీసీసీ వైస్‌ప్రెసిడెంట్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ తీవ్రంగా ఖండించారు. గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్రానికి ఉన్న వ్యతిరేక వైఖరి ఈ నిర్ణయంతో స్పష్టమవుతోందని ఆమె విమర్శించారు. సికింద్రాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం



వద్ద నిర్వహించిన నిరసనలో ఆమె మాట్లాడారు. ఇది కేవలం పేరు మార్పు కాదని, గాంధీజీ స్ఫూర్తితో రూపుదిద్దుకున్న పథక తాత్విక పునాదులపై దాడి అని అన్నారు. గ్రామ స్వరాజ్యం, చివరి వ్యక్తికి న్యాయం అనే గాంధీ ఆశయాలకు ఈ పథకం ప్రతీక అని గుర్తు చేశారు. కొత్త విధానంలో వేతన వ్యయాన్ని కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని ప్రతిపాదించడం వల్ల పేద రాష్ట్రాలపై తీవ్ర భారం పడుతుందని, వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరిగి పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, గ్రామీణ ప్రజలకు జీవనోపాధి భద్రత కల్పించే కీలక పథకాన్ని కొనసాగించాలని డా. కోట నీలిమ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభమని, దాన్ని బలహీనపరచడం దేశాభివృద్ధికి హానికరమని ఆమె పేర్కొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన జగిత్యాల నేతలు

## అభివృద్ధి పనులపై ఆధారాలతో వివరణ

**జగిత్యాల, డిసెంబర్ 18 (ప్రజా మంటలు) :** జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేసిన వ్యాఖ్యలను జగిత్యాల నియోజకవర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి పనులు కావాలంటే అసెంబ్లీలో మాట్లాడటమే కాకుండా ఉన్నతాధికారులు, మంత్రులతో తరచుగా సమావేశమై ప్రతిపాదనలు తీసుకెళ్లాలని సూచించారు. రాజకీయంగా తొలి సారి ఎమ్మెల్యే అయిన వారు ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలని కోరారు.కోరుట్ల మెడికల్ కాలేజీ అంశంపై కోరుట్ల ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రూ.60 కోట్ల విలువైన పనులకు కేవలం రూ.14 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత జగిత్యాల ఎమ్మెల్యే కృషితో రూ.40 కోట్ల నిధులు మంజూరై మొత్తం రూ.63 కోట్లతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే రూ.204 కోట్లతో నూతన ఆసుపత్రి మంజూరు జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలను గుర్తు చేస్తూ, అప్పటి చర్యలపై ఇప్పుడు భిన్న వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. రాజకీయ పరిపక్వతతో మాట్లాడాలని కోరారు.జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే మద్దతుతో దాదాపు 70 మంది సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జగిత్యాల ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు వెల్లడించారు.కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి అంశాలపై ఆరోపణలు చేయడం కన్నా, ప్రజలకు చేసిన సేవలపై చర్చ జరగాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గానికి 15 పల్లె దవాఖానాలు తీసుకువచ్చిన ఘనత



జగిత్యాల ఎమ్మెల్యే దేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ సీనియర్ నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, అడువల లక్ష్మణ్, సొల్లు సురేందర్, దుమాల రాజ్‌కుమార్, గోడిసెల గంగాధర్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆరుముల్ల పవన్, ప్రవీణ్ రావు, ఆత్రం బీర్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు సత్వరసేవలు అందిస్తాం

## జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్ .మధు కుమార్

**జగిత్యాల డిసెంబర్ 17(ప్రజా మంటలు) :** పెన్షనర్లకు ట్రెజరీ శాఖ తరపున సత్వర సేవలు అందిస్తామని జిల్లా ట్రెజరీ అధికారి ఎస్.మధు కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలు రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 116 మంది విశిష్ట పెన్షనర్లను డైరీ,క్యాలెండర్,మెమోంటో,పిలుపు పత్రికలు అందించి ఘనంగా జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు కుమార్,రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎ.టి.వో మధుకుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల



సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధుల ను అభినందించారు.టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు .2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని,మెరుగైన ఫిట్మెంట్ తో పీఆర్సి మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావ్, ఎమ్.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బటి కరుణ,కట్ట గంగాధర్,ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మల్యాల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ బస్ షెల్టర్ లో ప్రైవేట్ వాహనాలు

## ఇబ్బంది పడుతున్న గర్భిణీలు, వారి సహాయకులు

**సికింద్రాబాద్, డిసెంబ 17 ( ప్రజామంటలు) :** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ఎంసీహెచ్ (మాతా,శిశు కేంద్రం) విభాగ భవనం సమీపంలో ఉన్న బస్ షెల్టర్ ప్రైవేట్ వాహనాలకు అడ్డగా మారింది. నిత్యం వివిద ప్రాంతాల నుంచి వందలాది మంది గర్భిణీలు, బాలింతలు, వారి సహాయకులు ఎంసీహెచ్ భవనానికి వైద్యానికి వస్తూ, పోతుంటారు.



అయితే ఇక్కడి బస్ షెల్టర్ లోనే ఆటోలు, కార్లు,ప్రైవేట్ అంబులెన్స్ లు పెడుతుండటంతో షెల్టర్ లోకి వెళ్ళడానికి స్థలం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పందించి, గాంధీ ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ వాహనాలను నియంత్రించాలని, బస్సు షెల్టర్ లను రోగులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

# అడ్డగుట్టలో అయ్యప్ప స్వామి పడిపూజ



**సికింద్రాబాద్, డిసెంబర్ 17 (ప్రజా మంటలు) :** సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ ఇంద్రలక్ష్మీనగర్‌లో కాంగ్రెస్ నాయకుడు గంట రాజు సాగర్ నివాసంలో సాయంత్రం అయ్యప్ప స్వామి పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శరణు ఘోషలతో కాలనీ మారుమోగగా, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కృపకటాక్షాలు ప్రాంత ప్రజలపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొనగా, సికింద్రాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ సోదరుడు ఆదం భరత్‌కుమార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, భక్తులు హాజరయ్యారు.

# లోక్ అదాలత్ కు న్యాయవాదులు సహకరించాలి

## సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర రావు.



**మెట్టుపల్లి డిసెంబర్ 17 ( ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** మెట్టుపల్లి లో బుధవారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ సన్నాహక సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21 రోజున నిర్వహిస్తున్న లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు రాజీ అయ్యేలా ప్రతి న్యాయవాది సహకారం అందించాలని కోరారు.కక్షిదారులు పరస్పరం రాజీ పడటం ద్వారా ఇరువర్గాలకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. క్రిమినల్ కేసుల్లో అప్పీల్ ఉండకపోవడంతో పాటు, సివిల్ కేసుల్లో వాదులు చెల్లించిన కోర్టు ఫీజు సైతం వాపస్ తీసుకోవచన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ అదాలత్ మెంబెర్ జేడి సుధాకర్, మీడియాషన్ సెంటర్ కౌన్సిల్ బక్కూరి రమేష్, మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా స్టార్డమ్‌తో సర్పంచ్ పీఠం

## రంగయ్యపల్లి ప్రథమ పౌరురాలిగా రజిత విజయం

**భీమదేవరపల్లి, డిసెంబర్ 18 (ప్రజా మంటలు) :** కలిసివచ్చిన అదృష్టం అంటే ఇదేనేమో. సోషల్ మీడియా ప్రభావం ఎన్నికల ఫలితాల్లో కీలకంగా మారిందనడానికి ఇది ఓ స్పష్టమైన ఉదాహరణ. లఘుచిత్రాల్లో నటిస్తూ అనేక మంది అభిమానులను సంపాదించుకున్న ఓ మహిళ ఇప్పుడు ఓ గ్రామానికి ప్రథమ పౌరురాలిగా నిలిచారు.ఇటీవల తెలంగాణలో నిర్వహించిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన రజిత సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. రజితకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు 3 లక్షల మంది ఫాలోవర్లు ఉండటం విశేషం. సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న గుర్తింపు, ప్రజల్లో ఏర్పడిన పరిచయం ఎన్నికల్లో ఆమెకు కలిసొచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.రజిత భర్త మహేశ్ గతంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే ఈసారి పంచాయతీ ఎన్నికల్లో రంగయ్యపల్లి గ్రామం బీసీ మహిళకు రిజర్వేషన్‌గా కేటాయించడంతో, రజిత బరిలోకి దిగారు. సోషల్ మీడియా ద్వారా వచ్చిన ఆదరణ, గ్రామస్థాయిలో ఉన్న పరిచయాలు ఆమె విజయానికి దోహదపడ్డాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.గ్రామ అభివృద్ధి, మహిళా సాధికారతే తన ప్రధాన లక్ష్యమని నూతన సర్పంచ్ రజిత వెల్లడించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.



# పెన్షనర్స్ భవనంలో అదనపు గది,లిఫ్ట్

## ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





**జగిత్యాల డిసెంబర్ 17(ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా పెన్షనర్స్ భవన్ లో అదనపు గది మరియు నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ను ప్రారంభోత్సవం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం పెన్షనర్స్ డే వేడుకల సందర్భంగా జగిత్యాల పట్టణ ఫంక్షన్ హాల్ లో లో పెన్షనర్స్ ను సత్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరబుజ రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ కుమార్,కోశాధికారి గుండెటి గంగాధర్,నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ ప్రభాత్ సింగ్ ఠాగూర్ ప్రవీణ్ రావు,జిల్లా అర్బన్ యూనిట్ సభ్యులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత వివిధ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్







**జగిత్యాల డిసెంబర్ 17 (ప్రజా మంటలు) :** జిల్లాలో 3వ దశ పోలింగ్‌లో భాగంగా ధర్మపురి మండలంలోని జైన, రాజారాం, రాయపట్నం గ్రామాలు, ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి, గుల్లకోట గ్రామాలు, పెగడపల్లి మండలంలోని నంచర్ల, బతికేపల్లి గ్రామాలు, అలాగే వెల్గటూర్ మరియు గొల్లపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆర్ ఓ అధికారులకు ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, నోడల్ ఆఫీసర్లు రఘువరన్, నరేష్, మదన్మోహన్, రేవంత్, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, సంబంధిత ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పద్మారావు నగర్ లో ఫుట్ పాత్ దుకాణాలకు మార్కింగ్





**సికింద్రాబాద్, డిసెంబర్ 17 (ప్రజా మంటలు) :** సికింద్రాబాద్ పద్మారావునగర్ పార్కు నుండి సర్దార్ పటేల్ కాలేజ్ వరకు ఉన్న 26 ఫుట్ పాత్ వ్యాపారస్తులకు జిహెచ్ఎంసి అధికారులు బుధవారం మార్కింగ్ వేశారు. ఇకపై తమ పరిధిని దాటి ముందుకు రాకూడదని వారు ఫుట్ పాత్ దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని వారు సూచించారు. అనుమతి లేకుండా ఉన్న ఉన్న తోపుడుబండ్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. జిహెచ్ఎంసి బేగంపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి రాజశ్రీ, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ మాలతి, అధికారులు నరసింహ, దయాకర్, యాదయ్య, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు జేమ్స్ జాన్, అఖిల్ పాల్గొన్నారు.

# జిమ్మీ లాయ్ తీర్పు
# హాంకాంగ్ స్వేచ్ఛలపై వేసిన తుది ముద్ర

హాంకాంగ్ మీడియా దిగ్గజం, ప్రజాస్వామ్య ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన జిమ్మీ లాయ్‌కు కోర్టు దోషిగా తీర్పు ఇవ్వడం ఒక వ్యక్తిపై జరిగిన న్యాయ చర్యగా మాత్రమే చూడటం చరిత్రను చిన్నచూపు చేయడమే. ఇది హాంకాంగ్‌లో భిన్నాభిప్రాయాలకు, స్వతంత్ర మీడియాకు, ప్రజాస్వామ్య రాజకీయాలకు వేసిన చివరి ముద్రగా భావించాల్సిన ఘట్టం. 78 ఏళ్ల జిమ్మీ లాయ్ తన జీవితాంతం జైలులో గడిపే పరిస్థితి ఏర్పడటం కేవలం వ్యక్తిగత విషాదం కాదు. ఇది ఒక నగరం తన ఆత్మను కోల్పోయిన సంకేతం.

**"ఒక దేశం - రెండు వ్యవస్థలు" ఎక్కడ?**

బ్రిటిష్ పాలన నుంచి చైనాకు హాంకాంగ్ బదిలీ అయినప్పుడు ఇచ్చిన హామీ స్పష్టం హాంకాంగ్‌లో స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉంటుంది, పత్రికా స్వేచ్ఛ ఉంటుంది, ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షించబడతాయి.జిమ్మీ లాయ్ తీర్పుతో ఆ హామీలు అధికారికంగా కాకపోయినా, ఆచరణలో మరణించాయి.

**మీడియాపై లక్ష్యచిత్తం**

లాయ్ స్థాపించిన ఆపిల్ డైలీ పత్రిక కేవలం ఓ వార్తా సంస్థ కాదు.
అది హాంకాంగ్ ప్రజాస్వామ్య ఆకాంక్షలకు గొంతుగా నిలిచింది.
ఆ పత్రిక మూసివేత ? లాయ్ అరెస్ట్ ? వరుస కేసులు ? ఇప్పుడు తీర్పు
ఇది యాదృచ్ఛిక పరిణామాల శ్రేణి కాదు. ఇది పూర్వనిర్దేశిత రాజకీయ వ్యూహం.

**సందేశం చాలా స్పష్టం:**

ప్రశ్నిస్తే నేరం. విమర్శిస్తే దేశద్రోహం.

**కోర్టుల పాత్రపై మబ్బులు**

ఈ తీర్పుపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు కారణమైన అంశం ం
ఒకప్పుడు ఆసియాలోనే అత్యంత విశ్వసనీయంగా భావించిన హాంకాంగ్ న్యాయవ్యవస్థ ఇప్పుడు రాజకీయ కథనాన్ని బలపరిచే సాధనంగా మారిందన్న భావన.
న్యాయం ఇవ్వాల్సిన కోర్టులు, ఇప్పుడు "ఎవరు దేశానికి ముప్పు?" అన్న ప్రశ్నకు అధికారిక ముద్ర వేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**చరిత్రను తిరిగి రాయడం**

ఈ తీర్పు లక్ష్యం జిమ్మీ లాయ్ మాత్రమే కాదు.
హాంకాంగ్ ప్రజాస్వామ్య ఉద్యమాన్నే అశాంతిగా, దేశ వ్యతిరేకంగా మలచడం అసలు ఉద్దేశ్యం.
ఇది న్యాయ తీర్పు కాదు ం
ఇది చరిత్రను తిరిగి రాయడానికి వేసిన న్యాయ ముసుగు.

**ప్రపంచ మౌనం %-% బీజింగ్‌కు బలం**

పాశ్చాత్య దేశాల నుంచి ఖండనలు వచ్చాయి.
కానీ ఆర్థిక ప్రయోజనాల ముందు అవి ప్రకటనలకే పరిమితమయ్యాయి.
ఈ మౌనమే బీజింగ్‌కు బలం.
ఈ మౌనమే హాంకాంగ్‌ను ఒంటరిగా నిలబెట్టింది.

**ఒక వ్యక్తి కాదు%ొ% ఒక యుగం**

జిమ్మీ లాయ్ జైలుకు వెళ్లొచ్చు.
కానీ ఆయనతో పాటు
హాంకాంగ్ స్వేచ్ఛా, పత్రిక
ప్రజాస్వామ్య రాజకీయ సంస్కృతి,
భిన్నాభిప్రాయాల హక్కు
కూడా సంకెళ్లలో బందీ అయ్యాయి.
కొన్ని తీర్పులు కోర్టు గదిలో ముగియవు.
వాటి ప్రభావం తరతరాలకు మిగిలిపోతుంది.
జిమ్మీ లాయ్ తీర్పు అలాంటి తీర్పే.

# అప్పుడు ఎన్టీఆర్‌కు ఏఎన్నార్ కాలేజీ విద్యార్థులు అండగా నిలిచారుజస్టిస్ బట్టు దేవానంద్

**ఎన్టీఆర్‌ను పదవి నుంచి దించేసిన సమయంలో ఆయనకు విద్యార్థులు నిలిచారని న్యాయమూర్తి భట్టు**

**కాలేజీ ఆడిటోరియంలో రాష్ట్రంలో 'ప్రజాస్వామ్యం చనిపోయింది' అని సంతాప సభ నిర్వహించామని వెల్లడి**



కృష్ణా జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుడివాడ ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మూడు రోజుల కార్యక్రమాలలో భాగంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.మహోన్నత ఆలోచనతో ఈ కళాశాల ఏర్పడిందని ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ చెప్పారు. 75 ఏళ్లుగా వేలాది మందికి మంచి భవిష్యత్తును ఇవ్వడమే కాక దేశానికి గొప్ప పౌరులను అందించిందన్నారు. ఈ కళాశాలలో చదివిన తను హైకోర్టు న్యాయమూర్తి స్థాయికి ఎదిగానన్నారు. అలాగే ఎన్టీఆర్?ను పదవి నుంచి దించేసిన సమయంలో ఆయనకు అండగా ఏఎన్నార్ కాలేజీ విద్యార్థులు నిలిచారని న్యాయమూర్తి బట్టు దేవానంద్ గుర్తు చేశారు. ఆ సమయంలో గుడివాడలోని ఏఎన్నార్ కాలేజీ ఆడిటోరియంలో రాష్ట్రంలో 'ప్రజాస్వామ్యం చనిపోయింది' అని సంతాప సభ నిర్వహించామని అన్నారు. కాలేజీ నుంచి గుడివాడ వరకు మౌన ప్రదర్శన చేశామని గత అనుభావాలను గుర్తు చేసుకున్నారు. ఉద్యమాల్లో కూడా ఏఎన్నార్ కాలేజీ విద్యార్థులు ఎప్పుడు ముందు ఉండేవారని తెలిపారు. 1985 సంవత్సరాల్లో తనతో పాటు చదువుకున్న అందరిని ఒకసారి చూడటం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి దశలో ఇంటర్ అన్నది చాలా ప్రమాదకర స్థాయి అని, కాలేజీలో గొడవలు చేసేది ఇంటర్ లోనేనన్నారు. డిగ్రీ చదివే సమాయానికి విద్యార్థుల్లో కొంచెం పరిణితి వస్తుందన్నారు. దాదాపు 45 సంవత్సరాల తర్వాత మళ్లీ కాలేజీ రోజులు గుర్తుకు తెచ్చుకుంటే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. విద్యార్థి జీవితాన్ని ఎలా తీర్చిదిద్దాలో ప్రతి ఒక్కదానికి ఈ కాలేజీలో బీజం పడిందని, కాలేజీ డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు తనను ఆహ్వానించినందుకు కాలేజీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో కృష్ణా డెల్టాలోని రైతుబిడ్డలు స్థానికంగా ప్రాథమిక విద్యనభ్యసించినా, ఉన్నత చదువుల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. వారికి డిగ్రీ కోర్సులనూ అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో 1950లో గుడివాడలో పురుడు పోసుకున్న కళాశాల, పల్లెటూరి పిల్లలనెందరినో ప్రపంచం గుర్తించే స్థాయిలో తీర్చిదిద్దింది. 1959లో ప్రసిద్ధ నటుడు అక్కినేని నాగేశ్వరరావు రూ.లక్ష విరాళం ఇవ్వడంతో ఏఎన్నార్ పేరుతో నామకరణం చేశారు.ఈ కళాశాలలో చదివిన ఎందరో ఉన్నత స్థానాలకు ఎదిగారు. రామోజీరావు, కావూరి సాంబశివరావు, కైకాల సత్యనారాయణ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వడ్డే శోభనాద్రీశ్వరరావు, యలమంచిలి శివాజీ, కఠారి ఈశ్వర్‌కుమార్, తంగిరాల ప్రభాకరరావు, పేర్ని కృష్ణమూర్తి, వెనిగండ్ల రాము తదితరులంతా ఇక్కడి విద్యార్థులే. పద్మ విభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు అందుకున్న వాళ్లూ ఉన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఇక్కడ చదివిన వారే. కళాశాల ఉన్నతికి దాతల సహకారానికి గుర్తుగా వివిధ బ్లాక్‌లకు వారి పేర్లే పెట్టారు.డిసెంబరు 16 నుంచి మూడు రోజుల పాటు వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు డిసెంబరు 16న ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. 17న పూర్వవిద్యార్థుల సమ్మేళనం సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, తదితరులు హాజరయ్యారు. ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఆధ్వర్యంలో నూతన భవనం ప్రారంభించారు. 18న ముగింపు ఉత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి నారా లోకేశ్, 'ఈనాడు' సీఎండీ సీహెచ్ కిరణ్, మాజీ సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కేవీ చౌదరి తదితరులను ఆహ్వానించామని నిర్వాహకులు తెలిపారు.

# పద్మావతి మహిళా వర్సిటీలో శిక్షణ కేంద్రాలు

**మహిళల ఉపాధికి బాటలు**

**యువత, మహిళల ఉపాధి, వ్యాపారాభివృద్ధికి అండగా నిలుస్తున్న శ్రీపద్మావతి వర్సిటీ**

**శిక్షణలో చేరితే ఉపాధికి బాటలు**



ఒక చిన్న ఆలోచనే జీవితాన్ని మార్చే మార్గం అవుతుంది. ఇంటికే పరిమితమైన మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడం, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మార్గాలను సృష్టించుకోవడం వల్ల ఇవన్నీ సాధ్యపడుతున్నాయి. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (%శ్రావీఎం%) యువత, మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగంలో మెలకువలు నేర్చుకుని ఉద్యోగావకాశాలు పొందేందుకు సహకరిస్తోంది. పలు ఇంక్యుబేషన్, శిక్షణ కేంద్రాల అభివృద్ధి ద్వారా కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం యువత, మహిళల ఉపాధి, వ్యాపారాభివృద్ధికి అండగా నిలుస్తోంది. లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎల్‌బీఐ)తో కలిపి గృహవిజ్ఞాన శాస్త్రం, సెరికల్చర్, మహిళా అధ్యయన విభాగాల సమన్వయంతో శిక్షణ కేంద్రాలను వర్సిటీలోని గోదావరి బ్లాక్‌లో సోమవారం ప్రారంభించారు. ఇక్కడి విద్యార్థినులు, సిబ్బందే కాకుండా ఆసక్తిగల బయటి ప్రాంత మహిళలు ఎవరైనా శిక్షణలో చేరి ఉపాధి బాటలు వేసుకోవచ్చు.ఆసక్తి ఉన్న పదో తరగతి, ఇంటర్ పూర్తి చేసిన మహిళలకు శని, ఆదివారాల్లో శిక్షణ ఉంటుంది. కాలపరిమితి 3 నెలలు ఉంటుందని శిక్షణ కేంద్రం నిర్వాహకులు తెలుపుతున్నారు. త్వరలోనే శిక్షణ ప్రారంభమవుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. శిక్షణ పొందాలనుకునే వారు సంప్రదించాల్సిన నంబరు 94405 06558.ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు శిక్షణ ఇస్తారు. 50 వరకు కుట్టు, జిగ్‌జాగ్ మిషన్లను ఏర్పాటు చేశారు. శిక్షణ కాలం 3 నెలలు ఉంటుందని అధికారులు వివరిస్తున్నారు. విద్యార్థినులు నెలకు రూ.250, బోధనేతర సిబ్బంది రూ.500, బోధనా సిబ్బంది రూ.750 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇతర ప్రాంత మహిళలు 3 నెలలకు రూ.2 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి 90303 84165 నంబరును సంప్రదించాల్సి ఉంటుంది.ఇక్కడి ప్రత్యేక యూనిట్‌లో వారం నుంచి పది రోజుల్లోపు కేకులు, బ్రెడ్, పఫ్, బిస్కెట్లు వంటి పది రకాల ఉత్పత్తులపై నిపుణులు శిక్షణ అందిస్తారని ఇస్తారు. రూ.వెయ్యి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అవసరమైన యంత్ర పరికరాలన్నింటినీ అందుబాటులో ఉంచారు. శిక్షణ అనంతరం బేకరీ ఏర్పాటుకు సలహాలు, సూచనలు ఇస్తారు. శిక్షణ త్వరలోనే ప్రారంభంకానుంది. ఇందులో చేరాలనుకునే వారు 94414 96040 నంబరుకు కాల్? చేసి తదితర వివరాలు తెలుసుకోవచ్చు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ 2024-29' ద్వారా తదుపరి ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లను స్థాపించి, లక్ష మందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఈ దిశగా శ్రీపద్మావతి మహిళా వర్సిటీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే స్టార్టప్ ప్రయోగాలు ఊపందుకున్నాయి. కొత్త ఆలోచనలు వ్యాపారాల్లోకి మారుతున్నాయి.2017లో ఏర్పాటు చేసిన టీబీఐ (%ఐదీ×%) కేంద్రం ఇప్పటివరకు 71 మందికి పైగా ఇంక్యుబేటీలకు శిక్షణనందించింది. వీరిలో 60 మంది పైగా వ్యాపారవేత్తలుగా మారిపోయారు. అందులో 20 మందికి పైగా మహిళలు ఉండటం విశేషం. ఇక్కడ ఐవోటీ, లైఫ్ సైన్సెస్, పేటెంట్ మార్కెటింగ్, నెట్‌వర్కింగ్ లాంటి విభాగాల్లో నిపుణుల శిక్షణ అందిస్తుంది.

# ఐపీఎల్‌లో కరీంనగర్ కుర్రాడు

**రూ.30 లక్షలకు సొంతం చేసుకున్న రాజస్థాన్ రాయల్స్**

**మంగళవారం నిర్వహించిన ఐపీఎల్ మినీ ఆక్షన్**

**వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టులో చోటు**

**దక్కించుకున్న కరీంనగర్ యువకుడు**



చాలా మందికి క్రికెట్ ఆడటమంటే చాలా ఇష్టం. ఆటపై అసక్తితో జాతీయ జట్టుకు ఆడాలనే కలతో ఎందరో అడుగులు వేస్తుంటారు. అయితే అనివార్య కారణాల రీత్యా ఆశయాలను వదులుకుంటారు. మరి కొందరు మాత్రం విజయం సాధించేవరకూ శ్రమిస్తూనే ఉంటారు. చివరిగా తమ ఆటలోని నైపుణ్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. అయితే దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు అంతర్జాతీయ మ్యాచ్‌లతో సమానంగా ఐపీఎల్‌నూ ఆదరిసారు. దీంతో నూతనంగా దీనికి ఎంపికైన వారు తమ ప్రతిభను కనబరిచి అందరి దృష్టినీ ఆకర్షిస్తారు. అయితే ఇలాంటి అవకాశమే మన రాష్ట్రానికి చెందిన ఓ యువకునికి దక్కింది.గల్లీలో క్రికెట్ ఎవరైనా అడతారు, అదే ఐపీఎల్‌లో ఆడాలంటే నిరంతరం ఎంతో కష్టపడాల్సి ఉంటుంది. అయితే ఇదే తరహాలో ఓ యువకుడు ఎంతగానో కష్టపడ్డాడు. దానికి ఫలితంగా ఐపీఎల్‌లో ఆడే అవకాశం దక్కింది. దీంతో అతని కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. కరీంనగర్ జిల్లాకు చెందిన యువ క్రీడాకారుడు 21 ఏళ్ల పేరాల అమన్‌రావును మంగళవారం నిర్వహించిన ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలకు రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి తీసుకున్నారు.పేరాల అమర్‌రావు ప్రస్తుతం హైదరాబాద్ జట్టు తరపున అండర్-23 విభాగంలో రంజీ క్రికెట్ టోర్నీలో మ్యాచ్‌లు ఆడుతున్నాడు. ఇటీవల జరిగిన ముస్తాక్ అలీ క్రికెట్ టోర్నమెంట్‌లో 160 స్ట్రైక్ రేట్‌తో రెండు అర్ధ సెంచరీలు చేశాడు. అమరన్‌రావు తండ్రి పేరాల మధుసూదన్‌రావు కరీంనగర్ హిందూ క్రికెట్ జట్టులో సభ్యుడిగా కొన్నేళ్ల కిందట జిల్లా స్థాయి క్రికెట్ ఆడాడు.అమన్‌రావు తాత పేరాల గోపాల్‌రావు జిల్లా పరిషత్ గత పాలకవర్గంలో వైస్ ఛైర్మన్‌గా సేవలిందించారు. వీరి స్వగ్రామం జిల్లాలోని హైదాపూర్ మండలం వెన్నంపల్లి. కొన్నేళ్ల కిందటి నుంచి అమన్‌రావు కుటుంబం హైదరాబాద్‌లో నివాసముంటోంది. యువ క్రీడాకారుడు ఐపీఎల్‌కు ఎంపికవడం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మేయర్ సునీల్‌రావులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

**మహ్మద్ సిరాజ్ :** ఇతడు తన కెరియర్ ప్రారంభంలో 2015-16లో హైదరాబాద్ తరపున రంజీ ట్రోఫీలో ఫస్ట్ క్లాస్ డెబ్యూ ఇచ్చాడు. తరువాత సంవత్సరం రంజీ ట్రోఫీలో 9 మ్యాచ్‌లలో 41 వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. కాగా 2017లోనే ఐపీఎల్లో అవకాశం దక్కింది. అతడిని ఎస్ఆర్‌హెచ్ కొనుగోలు చేసింది. కాగా 2026 సంవత్సరం గుజరాత్ టైటాన్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. సిరాజ్ తన కెరియర్‌లో 45 అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్‌లు, 47 అంతర్జాతీయ ఓడీఐలు, 16 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

**నితీశ్ కుమార్ రెడ్డి :** నితీశ్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చెందిన ఆటగాడు. కెరియర్ ఆరంభంలో 2017-18 విజయ్ మర్చంట్ ట్రోఫీలో ఆడాడు. ఆపై 2020లో ఆంధ్ర తరఫున రంజీ ట్రోఫీలో ఫస్ట క్లాస్ డెబ్యూ ఇచ్చాడు. తొలిసారిగా 2023 ఐపీఎల్ వేలంలో ఇతడిని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. నేటికీ ఎస్ఆర్‌హెచ్ టీమ్‌కు కీలక సభ్యునిగా కొనసాగుతున్నాడు.

**తిలక్ వర్మ :** కెరియర్ ప్రారంభంలో 2018-19లో తన 16 ఏళ్ల వయసులో హైదరాబాద్ తరఫున రంజీ ట్రోఫీలో ఆడాడు. తరువాత 2020 అండర్-19 వరల్డ్ కప్‌లో భారత జట్టులో సభ్యునిగా ఆడాడు. విజయ్ హజారే, సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలలో అద్భుత ప్రతిభ కనబరిచి టీమ్ ఇండియాలో కొనసాగున్నాడీ ఆటగాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ టీమ్‌లో కీలక సభ్యుడిగా ఆడుతున్నాడు.

# టీటీడీకి రూ.1.2 కోట్ల విలువైన బ్లేడ్లు అందించిన వర్టిస్ కంపెనీ

**టీటీడీకి భారీగా బ్లేడ్ల విరాళం**

**హైదరాబాద్‌కు చెందిన వర్టిస్ సంస్థ ఉదారత**

**టీటీడీకి ఏడాదికి గాను రూ.1.16 కోట్ల ఖర్చు ఆదా**

**దాతలకు అభినందనలు తెలిపిన టీటీడీ ఛైర్మన్**



తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ సంస్థ భారీ విరాళం అందజేసింది. శ్రీవారి భక్తులు తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో వినియోగించే బ్లేడ్లను ఏడాదికి సరిపడా ఉచితంగా అందించింది. ఈ విరాళం విలువ సుమారు రూ.1.20 కోట్లు కాగా, దీనివల్ల టీటీడీకి ఏటా బ్లేడ్ల కొనుగోలుపై అయ్యే రూ.1.16 కోట్ల వ్యయం ఆదా కానుంది.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ బ్లేడ్ల తయారీ సంస్థ 'వర్టిస్' ఈ విరాళాన్ని అందించింది. సంస్థ డైరెక్టర్ బొడ్డుపల్లి శ్రీధర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి విరాళాన్ని అధికారికంగా అందజేశారు. భక్తుల కోసం ఉపయోగించే 'సిల్వర్ మ్యాక్స్ హాఫ్ బ్లేడ్లను' వారు విరాళంగా ఇచ్చారు.తిరుమల కల్యాణకట్టలో రోజుకు సగటున 40 వేల బ్లేడ్లను వినియోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో వర్టిస్ సంస్థ అందించిన విరాళం టీటీడీకి ఆర్థికంగా ఎంతో ఊరటనివ్వనుంది. ఈ సందర్భంగా ఛైర్మన్ బీఆర్ నాయుడు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. "శ్రీవారి భక్తులకు సేవలో భాగస్వాములైన దాతలకు హృదయపూర్వక అభినందనలు" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# చదువుతుంది తొమ్మిదో తరగతి

**చిత్రాలు గీయడంలో మాత్రం పీహెచ్‌డీ!!**

**జీవం ఉట్టిపడేలా చిత్రాల్ని గీస్తున్న యువకుడు**

**అద్భుతంగా ప్రకృతి దృశ్యాలు, జంతువుల పెయింటింగ్**




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటేందుకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. రంగురంగుల చిత్రాలు వేస్తూ సందర్శకుల దృష్టిని ఆకర్షించాడీ యువకుడు. క్షణాల్లోనే బొమ్మలు గీస్తూ ఆశ్చర్యపర్చడమే కాదు. అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతావంటూ ప్రముఖుల చేత ప్రశంసలు కూడా అందుకున్నాడు.ఈ చిన్నారి పేరే భగవేందర్. నాగర్‌కర్నూల్ జిల్లా ఎత్తం గ్రామం. రాజు, అనిత దంపతుల చిన్న కుమారుడు. వీరికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కుమారుడి కళాభిరుచిని గుర్తించి ప్రోత్సహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో చేర్చారు. అక్కడ ప్రతిభకు పదును పెడుతూ జీవం ఉట్టిపడేలా చిత్రాల్ని గీయడం ప్రారంభించాడు.ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న భగవేందర్‌కు ప్రకృతి దృశ్యాలు, జంతువుల పెయింటింగ్ వేయడం అంటే పరమ ఆసక్తి. కేవలం బొమ్మలు గీయడమే కాదు. ఎదురుగా ఉన్న వ్యక్తి ముఖ కవళికల్ని, భావాల్ని యథాతథంగా కాగితంపై దించడంలో కళాకారుడు. అంతేకాదు ఈ కుర్రాడు గీసే చిత్రాలు అచ్చం కెమెరాతో తీసిన ఫొటోగ్రాఫ్‌ల మాదిరిగా ఉండటం విశేషం. డిజిటల్ పెయింటింగ్ కన్నా చేతితో వేస్తేనే తృప్తిగా ఉంటుందంటున్నాడు. "నేను సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో చదువుకుంటున్నాను. చదువుతో పాటు ఫైన్ ఆర్ట్సును వేయాలని ఆసక్తి కలిగింది. ఆరో తరగతిలో ఉన్నప్పుడు ఫైన్ ఆర్ట్సుకు ఎంట్రన్స్ పరీక్ష రాశాను. అప్పుడు సీటు వచ్చింది. ఇప్పుడు అక్కడే 9వ తరగతి చదువుతున్నాను. ఫైన్ ఆర్ట్సులో నేను పెయింట్ అండ్ డ్రాయింగ్ కోర్సు తీసుకున్నాను. ఇక్కడ బేసిక్ స్కిల్స్ నుంచి అన్నీ నేర్పిస్తారు. నేను అన్ని పెయింటింగ్స్ వేస్తాను. పెయింటింగ్స్ చేతితో వేస్తేనే మనసుకు హత్తుకుంటాయి. డిజిటల్ పెయింట్ అంత మంచిగా అనిపించదు."ఉపాధ్యాయులు ఇచ్చిన సలహాలు, సూచనలతోనే తాను వివిధ రకాల బొమ్మలు వేయడం నేర్చుకున్నానని భగవేందర్ అంటున్నాడు. తన కళతో అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకోవడంతో పాటు భారతీయ చిత్రకళా రంగంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించడమే లక్ష్యమని ఈ యువకుడు అంటున్నాడు.తన విద్యార్థి వేసిన చిత్రాలను చూసి తనకు చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయురాలు కిరణ్మయి అన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన కళాకారులను తయారు చేయడం, పాఠశాలకు, తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. భగవేందర్ గీసిన చిత్రాలలో ఉన్న స్పష్టత, ఫొటో లాంటి జీవం, అతడి కష్టానికి, గురువుల సలహాలు, మార్గదర్శకత్వానికి నిదర్శనమని ఆమె తెలిపారు.తెలంగాణ డీజీపీ సంతోషం : భగవేందర్ వేసిన చిత్రాలను చూసి చాలా ఆనందం కలిగిందని టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. నిమిషాల్లో బాలుడు గీసిన తన చిత్రపటాన్ని చూసి డీజీపీ శివధర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తొమ్మిదో తరగతిలోనే ఇంతటి ప్రతిభ ప్రదర్శిస్తున్న భగవేందర్ భవిష్యత్తులో ఉన్నతస్థాయిలోకి వెళ్తారని ఆయన కొనియాడారు."ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థుల్లో అద్భుతమైన టాలెంట్ ఉంది. ఈ భగవేందర్ చిత్రాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ చిన్నారిలో మంచి ప్రతిభ ఉంది. ఈ పెయింటింగ్ టీనేజ్ పిల్లాడు వేసినట్లు లేవు. చాలా ప్రతిభ ఉన్న వ్యక్తి వేసిన చిత్రాలుగా ఉన్నాయి. చాలా ఎక్స్‌పీరియన్స్ ఉన్న వ్యక్తులు వేసినట్లు ఉన్నాయి ఈ పెయింటింగ్స్. చాలా మంచి ప్రతిభ ఉంది. తెలంగాణలో ఇలాంటి టాలెంట్ ఉన్న పిల్లలు ఉన్నారు. భవిష్యత్తులో తెలంగాణకు ఐకాన్‌గా మారుతాడు."

# హిందువులంటే వైఎస్సార్సీపీ నేతలకు అంత హీనంగా కనబడుతున్నారా?

**శ్రీనివాసానంద సరస్వతి**

**పరకామణి వ్యవహారంలో జగన్ వ్యవహారశైలిపై ఏపీ సాధుపరిషత్ ప్రెస్‌మీట్**

**పరకామణి చోరీని జగన్ చిన్న కేసు అనడంపై ఆగ్రహం**



పరకామణి చోరీని చిన్న కేసు అని మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించడంపై సాధుపరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. హిందువులంటే వైఎస్సార్సీపీ నేతలకు అంత హీనంగా కనిపిస్తున్నారా అని ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆగ్రహించారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామిని కించపరిచేలా జగన్ మాట్లాడతారా అని, ఆయన వ్యాఖ్యలు వింటుంటే గుండె పగిలిపోతోందని మండిపడ్డారు.వేంకటేశ్వరస్వామి గురించి మాట్లాడేటప్పుడు ఎంతో భక్తిభావంతో ఉండాలని హైకోర్టు మొట్టికాయలు వేసినా జగన్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. హిందూ మతం, దేవాలయాలపై దాడి చేయడమే వైఎస్సార్సీపీ పనిగా పెట్టుకుందని అన్నారు. ఆ పార్టీ నేతలు హిందువుల పక్షాన ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలని శ్రీనివాసానంద సరస్వతి నిలదీశారు."హిందువులంటే వైఎస్సార్సీపీ నేతలకు అంత హీనంగా కనబడుతున్నారా. వెంకటేశ్వరస్వామిని కించపరిచేలా మాజీ సీఎం జగన్ మాట్లాడతారా. మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు చూస్తే గుండె పగిలిపోతుంది. వెంకటేశ్వరస్వామి గురించి మాట్లాడేటప్పుడు ఎంత భక్తిభావంతో మాట్లాడాలి. హైకోర్టు మొట్టికాయలు వేసినా జగన్‌కు బుద్ధి రాకపోతే ఏం చేయలేం. హిందూ మతం, దేవాలయాలపై దాడి చేయడమే వైఎస్సార్సీపీ పనిగా పెట్టుకుంది. హిందువులకు చేసిన మంచిపని ఒక్కటైనా వైఎస్సార్సీపీ నేతలు చెప్పగలరా. వైఎస్సార్సీపీ నేతలు ఏ రోజు హిందువుల పక్షాన నిలబడ్డారో చెప్పాలి."తిరుమల పరకామణిలో జరిగిన చోరీ చాలా చిన్నదని గతంలో వైఎస్? జగన్? అన్నారు. ఆ రోజున హుండీలో కేవలం రూ.72 వేల విలువైన 9 నోట్లు చోరీ జరిగితే ఆ దొంగ కుటుంబ సభ్యులు ప్రాయశ్చితంగా రూ.14 కోట్ల ఆస్తులను దేవుడికి ఇవ్వడం ఎలా తప్పవుతుందని ప్రశ్నించారు. చోరీపై కేసు నమోదు చేసి కోర్టుల పరిధిలోనే విచారణ జరిపి కేసులను పరిష్కరించారని అన్నారు. పారదర్శకంగా పరకామణి లెక్కించేలా అధునాతన సీసీ టీవీ వ్యవస్థను ఏర్పాటు చేసి దొంగను పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడిన దొంగ 14 ఏళ్లుగా పరకామణిలో పని చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు పట్టుకోలేదని జగన్ అన్నారు.తిరుమల పరకామణిలో రవికుమార్ ఓ మఠం తరఫున పని చేసేవాడు. ఏళ్ల తరబడి గుమస్తాగా ఉంటూ విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలాకాలంగా విదేశీ కరెన్సీని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఆరోజు అతడు 900 డాలర్లు అపహరించగా, అప్పట్లో వాటి విలువ రూ.72 వేలుగా (డాలర్ రూ.80 చొప్పున) తేల్చారు. అసలు దొరికింది 112 నోట్లని, రికార్డుల్లో తొమ్మిది నోట్లే చూపించారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా చాలాకాలంగా పరకామణిలో చేతివాటం చూపించి కాజేసిన సొమ్ముతో రవికుమార్ రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపణలున్నాయి. ఇది తెలుసుకున్న వైఎస్సార్?సీపీలోని కొందరు పెద్దలు లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేయించి, అతడి ఆస్తులను కొట్టేసినట్లు చెబుతున్నారు.ఏప్రిల్ 2023 లో టీటీడీకి చెందిన ఒక మఠం ఉద్యోగి సి.వి. రవికుమార్ పరకామణి హాల్‌లో సుమారు 900 అమెరికన్ డాలర్లను దొంగిలిస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడ్డారు. ఈ దొంగతనం కేసులో విచారణ జరపకుండానే, నిందితుడు రవికుమార్ తిరుపతి - చెన్నైలోని తనకున్న 7 ఆస్తులను టీటీడీకి విరాళంగా ఇచ్చేలా సెప్టెంబర్ 2023లో లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదిర్చారు. ఈ రాజీ వెనుక ఉన్న అక్రమాలపై ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ, ఏసీబీ దర్యాప్తు చేపట్టాయి. రెండు సంస్థలకు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని హైకోర్టు ఆదేశించింది.ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారుడైన మాజీ ఏవీఎస్ఓ వై.సతీష్ కుమార్ గత నెల 13వ తేదీన అనంతపురం జిల్లాలో రైల్వే ట్రాక్‌పై మరణించి కనిపించారు. ఇది ఆత్మహత్యగా భావించినప్పటికీ, దీనిపై హైకోర్టు సమగ్ర విచారణకు ఆదేశించింది. పోస్టుమార్టం నివేదికను సమర్పించాలని కోరింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీఐడీ అధికారులు టీటీడీ మాజీ ఛైర్మన్లు వైవీ.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఈవో ధర్మారెడ్డిలను ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com